ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 79
సంచిక : 189
పేజీలు : 3
మంగళవారం, మార్చి 31, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## ఫిర్యాదుల పరిష్కారానికి
# తక్షణ చర్యలు తీసుకోవాలి
### -జిల్లా కలెక్టర్ అంకిత్

**టీ మీడియా, మార్చి 30, పాల్వంచ:** ప్రజావాణి లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు.జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**

కొత్తగూడెం మేదరబస్తీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ వహాబ్, అశ్వారావుపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 911/33లో 5.00 గుంటల రిజిస్టర్ భూమి తన పేరున ఉన్నప్పటికీ, ఆర్ఎస్ఆర్ (క్ష్మూక్ష్మ) సమస్య కారణంగా పట్టాదారు పాస్‌పుస్తకం అందలేదని తెలిపారు. తన పేరున పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం భూభారతి విభాగానికి ఎండార్స్ చేశారు.టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన ఆంగోతు సంతులాల్, సర్వే నంబర్ 239/282లో వ్యవసాయ భూమి ఉన్నదని, గతంలో ఇంద్రజల ప్రభ పథకం కింద బోరు మరియు విద్యుత్ మంజూరు అయినప్పటికీ, మోటార్ మీటర్‌కు సర్వీస్ నంబర్ ఇవ్వలేదని తెలిపారు. తన విద్యుత్ కనెక్షన్ కొనసాగించేలా సర్వీస్ నంబర్ మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి విద్యుత్ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.అల్లపల్లి మండలం చెలగట్టు గ్రామానికి చెందిన కొమరం సారమ్మ, తన భర్త మరణంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని, పీజీ (ఎంఏ) వరకు చదువుకున్న తన కుమార్తెకు ఉపాధి కల్పించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కు ఎండార్స్ చేశారు.

కొత్తగూడెం మేదరబస్తీ 53వ డివిజన్‌కు చెందిన శ్రీనివాస్, గత ఎనిమిదేళ్లుగా తమ ఇంటికి కిన్నెరసాని మంచినీటి సరఫరా నిలిచిపోయినప్పటికీ నీటి బిల్లులు విధిస్తున్నారని తెలిపారు. నీటి బిల్లులను రద్దు చేసి కొత్త కనెక్షన్ మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎండార్స్ చేశారు.లి పినపాక, ఏడుళ్ల బయ్యారం, జానంపేట మరియు టి. కొత్తగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు, రంజాన్ మరియు బక్రీద్ పర్వదినాలలో సామూహిక నమాజ్ నిర్వహించేందుకు తగిన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈద్గా స్థలం కేటాయించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి పినపాక తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను
# సత్వరమే పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**టీ మీడియా, మార్చి 30, ఖమ్మం :** ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పి. నాగుల్ మీరా తమ గ్రామంలో వారం రోజులుగా పిచ్చి కుక్కలు సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, సమస్యను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై ఎంపిడిఓ/ఎంపిఓలకు రాస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కామేపల్లి మండలం శివారు లాల్లతండ నివాసులు గ్రామంలోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతూ అమ్మకాలు జరుగుతున్నాయని, ఆ భూమిని కాపాడి ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై తహసిల్దార్‌కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ నగర్, రోడ్ నెంబర్ 13కు చెందిన ప్రజలు తమ ప్రాంతంలో సీసీ రోడ్డుతో పాటు సైడ్ డ్రైనేజీ, మిషన్ భగీరథ పైప్‌లైన్ మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఢాడి లంబాడి హక్కుల సాధన సమితి కార్యదర్శి డి. శేఖర్ నాయక్ ఖమ్మం గ్రామీణ ప్రాంతంలోని మున్నేరు నది సమీపంలో ఉన్న ఢాడి లంబాడ సమాజానికి చెందిన పూర్వీకుల సమాధి స్థలాన్ని రక్షించడానికి ప్రతిపాదిత రిటైనింగ్ వాల్‌కు అనుబంధంగా ఉన్న సర్వీస్ రోడ్డు, డ్రైనేజ్ కాలువ నమూనా డిజైన్‌లో మార్పులు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై ఖమ్మం ఆర్డీవోకు రాస్తూ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం అర్బన్ మండలం బుర్హాన్‌పురం ప్రాంతానికి చెందిన పి. కృష్ణమూర్తి తనకు పక్షవాతం వచ్చి పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ, దివ్యాంగుల పెన్షన్ కోసం చేసిన దరఖాస్తు ఇప్పటివరకు మంజూరు కాలేదని, పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై పీడీ డీఆర్డీఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలపై గళమెత్తిన టీబీజీకేఎస్

- **మెడికల్ బోర్డ్, కారుణ్య, నియామకాలు కొనసాగించాలని నిరసన**

**టీ మీడియా, మార్చి 31,మణుగూరు:** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారా నికి టీబీజీకేఎస్ గళమెత్తింది. మెడికల్ బోర్డు ఏర్పాటు, కారుణ్య నియామకాలు, కొనసాగించాలని స్థానిక జియం కార్యాలయం ఎదుట నల్ల జెండాలతో సోమవారం కార్యకర్తలు, నాయకులు, కార్మికులు నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం యాజమాన్యానికి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్, నాగేశ్వరరావు అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కార్మికుల కష్టంతో సంస్థ లాభాల్లోకి వస్తున్నప్పటికీ వారి సంక్షేమాన్ని విస్మరించడం సరికాదన్నారు.కాంగ్రెస్ గెలిస్తే సింగరేణి సంస్థలో ఉద్యోగ అవకాశాలు పెంచి కొత్తగనులు ప్రారంభిస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఇప్పుడు ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టేందుకు కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని, గుట్టు చప్పుడు కాకుండా గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు వత్తాసు పలుకుతున్నాయని ఆయన ఆరోపించారు. ఏఐటియుసి, ఐఎన్టియుసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయన్నారు. అర్హులుగా ఉన్న జనరల్ అసిస్టెంట్ లను గుర్తించి వాటిని భర్తీ చేయాలని, ఉపరితల ఫిట్టర్ ఎలక్ట్రీషియన్ ఖాళీలను కొండాపురం అండర్ గ్రౌండ్ కార్మికులతో భర్తీ చేయడానికి సర్క్యులర్ విడుదల చేయాలని పేర్కొన్నారు. కార్మికుల ప్రాణాల తో ముడిపడి ఉన్న సమస్య లపై వెంటనే స్పందించి, పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సంస్థ ప్రగతి, కార్మిక సంక్షేమం, హక్కుల సాధన పరిర క్షణ కోసం తమ సంఘం నిరంతరం పోరా టం చేస్తుందని, కార్మిక వర్గం మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు, ఇజ్రాయెల్, మస్తాన్, సుద్దాల సంపత్ కుమార్, పికె నాగరాజు, పరమే ష్, రమేష్ నాయక్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.






## లావాదేవీల్లో జాప్యం
# వైన్స్ షాపుల మూసివేత

**టీ మీడియా, మార్చి 31,ఇల్లందు:** ఇల్లందు పట్టణంలోని గోవింద్ సెంటర్ ఏరియాలో ఉన్న పేరుగాంచిన వైన్స్ షాప్‌తో సహా పట్టణంలోని మరో మూడు వైన్స్ షాపులకు సంబంధించిన భాగస్వాముల మధ్య లావాదేవీల్లో జాప్యం నెలకొనడంతో వివాదం తలెత్తి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. లెక్కలు పూర్తిగా వెల్లడించకపోతే షాప్‌లను ఓపెన్ చేయకూడదని భాగస్వాముల్లో ఒకరు స్పష్టంగా చెప్పి ఆదివారం దగ్గరుండి షాప్‌ను మూసివేయడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ప్రధాన కూడలిలో ఉన్న షాప్

మిగతా 3లో




## 8 స్టేజ్ నిర్మాణానికి నిధులు వెంటనే కేటాయించాలి

- సేవ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్
- కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

**టీ మీడియా, మార్చి 31,భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కేటీపీఎస్ 8స్టేజ్ నిర్మాణానికి నిధులు కేటాయించి, వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధి, పాల్వంచ అభివృద్ధికి కెటిపిఎస్ 8దశ నిర్మాణానికి ఈ బడ్జెట్ సమావేశాలలోనే వెంటనే నిధులు కేటాయించాలన్నారు. అనంతరం ప్రదర్శనగా చాంబర్ వరకు వెళ్లి జిల్లా కలెక్టర్ అంకిత్ గారికి వినతి పత్రం అందజేశారు.కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఎనిమిదో దశ నిర్మాణం గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం జరిగిన సభలో శ్రీధర్ మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ, వ్యవసాయ శాఖ మంత్రులు శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జెన్కో సిఎండీ, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావు తదితరులకి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే పాల్వంచ కెటిపిఎస్ ఓ డయం కూల్చివేత ప్రభావంతో ఉపాది, ఉద్యోగ అవకాశాలు తగ్గటంతో పాటు పాల్వంచ అభివృద్ధి కుంటుపడ్డదని, కేటీపీఎస్ 8 వ దశ నిర్మాణాని కిన్నెరసాని, గోదావరి జలాలు,బొగ్గు, భూమి తదితర మౌలిక సదుపాయాలు ఉన్నావని, బడ్జెట్ సమావేశాలలోనే నిధులు కేటాయించి పాల్వంచ,కొత్తగూడెం పరిసర ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని డిమాండ్ చేశారు.



## సోలార్ ఎనర్జీ జీఎంని సన్మానించిన ఏరియా జీఎం

**టీ మీడియా, మార్చి 31,కొత్తగూడెం:** సింగరేణిలో 38 సంవత్సరాల సుదీర్ఘ సేవలో భాగంగా,సోలార్ ప్రాజెక్టుల రూపకల్పన, అమలు విస్తరణలో కీలక పాత్ర పోషించారు. సంస్థలో సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో సీతారాం చేసిన కృషి,విశేషమైనదిగా అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం శ్రీ ఎం. శాలెం రాజు మాట్లాడుతూ, సీతారాం అంకితభావంతో కూడిన సేవలను కొనియాడారు. ఆయన ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం శ్రీ ఎం. శాలెం రాజు, ఏజీఎం (ఈ డ ఎం) శ్రీ కే. సూర్యనారాయణ రాజు, (ఎస్.ఓ. టు జీఎం)శ్రీ కోటి రెడ్డి గారు, ప్రాజెక్ట్ ఆఫీసర్ (వి.కే.సి.ఎం) శ్రీ ఎం.వి. నరసింహారావు , ఏజీఎం (పర్సనల్) శ్రీ జి.వి. మోహన్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షం అపార నష్టం

### -రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**టీ మీడియా, మార్చి 31,ఆళ్ళపల్లి:** ఆదివారం రాత్రి కురిసిన అకాలవర్షానికి మొక్కజొన్న రైతులకు అపార నష్టం జరిగిందని ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం మండల నాయకులు పుణెం రంగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రకృతి వైపరీత్యాల వల్ల చేతికి అందిన మొక్కజొన్న పంట ఆదివారం గాలి తో వచ్చిన వర్షంతో రైతులు సుమారు వందల ఎకరాలలో పంట నష్టపోయారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన అన్నారు.ఒకపక్క రైతు భరోసా రాక ఒకపక్క యూరియా కష్టాలతో రైతులు నానా అవస్థలతో సేద్యం చేస్తుంటే ఒకపక్క ప్రకృతి కన్నెర్లతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎకరానికి రూ.20 నుంచి 30 వేల పెట్టుబడి పెట్టారని తీరా పంట చేతికి అందే సమయానికి గాలి వానతో పూర్తిగా పంట నేలమట్టం అయిందని దీంతో ఒక్క గింజ కూడా రైతుకు దక్కే పరిస్థితి లేదని దీంతో సుమారు రైతులు ఒక్కొక్క రైతులు లక్షలలో నష్టపోయారని కావున నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి నరసింహారావు, మీడియం చందు గుమ్మడి నరేష్ ఎట్టి నరేష్ పుణెం ప్రశాంత్, పునేం లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

- లేబర్ కోడ్ల రద్దుకై ఏప్రిల్ ఒకటిన బ్లాక్ డే
- అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

**టి మీడియా, మార్చి 30,ఖమ్మం అర్బన్ :** రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను వెంటనే పునరుద్ధరించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల -నాయకులు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్ష సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ ఒకటిన దేశవ్యాప్త బ్లాక్డే నిర్వహించనున్నట్లు సంఘాల నాయకులు తెలిపారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్లోని ఏఐటియుసి కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ అధ్యక్షతన అఖిలపక్ష కార్మిక సంఘల సంయుక్త -సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గత 100 ఏళ్లుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను పూర్తిగా రద్దు చేసి వాటి స్థానంలో కార్మికులకు వ్యతిరేకంగా యాజమాన్యాలకు అనుకూలంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందన్నారు. కార్మిక చట్టాలలో అతి ముఖ్యమైన పారిశ్రామిక వివాదాల చట్టం, ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1926, పారిశ్రామిక ఉపాధి (స్టాండ్ ఆర్డర్స్) చట్టం, 1946 పారిశ్రామిక వివాదాల చట్టం 1947 తదితర చట్టాలను పూర్తిగా రద్దు చేసి వాటి స్థానంలో తీసుకువచ్చిన పారిశ్రామిక సంబంధాల కోడ్ 2022లో అన్ని అంశాలు ఉన్నట్లుగానే కనిపిస్తాయని కానీ అవి ఆచరణకు సాధ్యం కావని వారు తెలిపారు. మోడీ ప్రభుత్వం భవిష్యత్తులో పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా కాలపరిమితితో కూడిన ఉద్యోగాలను -సృష్టిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నివీర్, అగ్నిపథ్ లాంటి పథకాలతో ఈ విధానాలకు శ్రీకారం చుట్టిందన్నారు. పారిశ్రామికవేత్తల ఆదేశాల మేరకు 12 గంటల పనివిధానాన్ని ప్రవేశపెట్టి బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్నాటకలో ఆమోదింపజేశారని వారు విమర్శించారు. దీని ఫలితంగానే కర్నాటక ప్రజలు ఆగ్రహానికి గురై అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చిందన్నారు. మోడీ కార్మిక వ్యతిరేక నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు భారతదేశ వ్యాప్తంగా ఏప్రిల్ ఒకటిన బ్లాక్ ను




నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్లో నిరసన బ్లాక్డేను -నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. విష్ణువర్ధన్, ఐఎన్టియుసి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ, ఉపాధ్యక్షులు సిద్దెల నగేష్, టియుసిఐ రాష్ట్ర నాయకులు సివై పుల్లయ్య, కె. శ్రీనివాస్, ఐఎఫయు జిల్లా -అధ్యక్షులు సుబాని, జిల్లా నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,పట్టుదల తో ఏదైనా సాధ్యమే

- ఆర్ జె సీ విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ
- వేడుకగా కళాశాల డి గ్రీ విద్యార్థుల ఫేయిర్ వెల్ డే







**టి మీడియా, మార్చి 29, ఖమ్మం :**విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో దేనినైనా సాధించవచ్చని ఆర్జే సి విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ పేర్కొన్నారు.కళాశాల డిగ్రీ విద్యార్థుల ఫెయిర్ వెల్ డే కార్యక్రమం సోమవారం విద్యార్థుల కేరింతలు ఆట పాటల నడుమ కళాశాల సెమినార్ హాలు లో వేడుకగా జరిగింది.ఈ కార్యక్రమానికి కృష్ణ అతిథి గా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ దశ తర్వాత వారి జీవితాన్ని చక్కబెట్టువచ్చన్నారు.ఇప్పటివరకు తమ కళాశాలలో చదివిన విద్యార్థులు సిన్తిస్తులుగా,ప్రభుత్వ అధికారులు గా,రాజకీయ,సినీ,క్రీడా రంగాల్లో కొనసాగుతూ జీవితం లో స్తిరపడ్డారని తెలిపారు.గత రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన తమ కాళాశాల రాష్ట్ర స్థాయి ర్యాంకులను ఎన్నో సాధించిందని తెలిపారు.తాను బయట తిరుగుతున్న సందర్భంలో వారంతట వారు గా వచ్చి మేము మీ కళాశాల విద్యార్థులను చెప్పడం తనకు ఎంతో గర్వంగా ఉంటుందన్నారు.విద్యార్థులు మంచి స్నేహితులు నీ ఎంచుకోవడం వల్ల కూడా విజయాలు సొంతం చేసుకోవచ్చన్నారు.ప్రస్తుత బ్యాచ్ విద్యార్థులు కూడా ఆస్థాయి విజయాలు సాధించి ఆర్జేసి కళాశాల అంటే వున్న గుర్తింపును మరింత ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు.తమ అధ్యాపక బృందం కృషి వల్ల విద్యార్థులు కళా,సాంస్కృతి క రంగాల్లో కూడా విజయాలు సాధించారన్నారు.తమ విద్యా సంస్థల్లో చదువుతో పాటు విద్యార్థుల అభిరుచి కి అనుగుణంగా వారిలో దేశభక్తి పెంపొందించేందుకు ఎన్ సీసీ, ఎన్ ఎస్.ఎస్.వంటి సంస్థలలో కూడా శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు.దీనిలో భాగంగా

త ́ వ ు

విద్యార్థులు దేశ రాజదాని ఢిల్లీ వంటి ప్రాంతంలో అతిరథ మహారథులు పాల్గొనే రిపబ్లిక్ డే కవాతు లో కూడా పాల్గొనడం జరిగిందన్నారు. ఎన్ ఎస్ ఎస్ ద్వారా కూడా తమ విద్యార్థులు పలు విపత్తు ల కార్యక్రమాల్లో పాల్గొని మెడల్స్ అందుకోవడం జరిగిందన్నారు.ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రస్తుత సంవత్సరం విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించి ఆర్జేసి విద్యా సంస్థల పేరును మరింత నిలబెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య,ఇన్చార్జి ఆంజనేయులు,అధ్యాపకులు సునంద,రమేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో శ్వాస మీద ధ్యాస కార్యక్రమం : 41వ రోజు పూర్తి

**టీ మీడియా,మార్చి30, సింగరేణి(కారేపల్లి):**కస్తూరిబా బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న శ్వాస మీద ధ్యాస ధ్యాన కార్యక్రమం సోమవారంతో విజయవంతంగా 41వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.బ్రహ్మశ్రీ పత్రీజీ చూపిన ధ్యాన మార్గంలో శ్వాసపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా



మనసుకు ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు.ఇటువంటి ధ్యాన కార్యక్రమాలు విద్యార్థినుల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందించడమే కాకుండా చదువులో మెరుగైన ఫలితాలకు దోహదపడతాయని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు.41 రోజులపాటు నిరంతరంగా కొనసాగిన ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో మంచి స్పందనను పొందింది. భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముక్క స్వరాజ్యలక్ష్మి, ఎస్ వెంకటేశ్వర్లు,కే రమేష్ ,సిహెచ్ శ్రీనివాస్, ఆర్ సుజాత, ఝాన్సీ ,శ్రీలక్ష్మి, పద్మశ్రీ ,సంధ్య ,బుజ్జమ్మ, ప్రవల్లిక, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ ఝాన్సీ సౌజన్య, అధ్యాపక బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు.

**టీ మీడియా ,మార్చి 30, కొణిజర్ల:** స్థానిక విజయ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు మరియు




భద్రతా జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైరా ఏసీపీ శరంగపాణి, సీఐ వెంకట ప్రసాద్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ సురాజ్ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ శరంగపాణి మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ధరించడం ప్రాథమిక బాధ్యత అని గుర్తుచేశారు. అతి వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ మరియు మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు.ప్రిన్సిపాల్ డా. వి. చిన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా సామాజిక బాధ్యత, చట్టాల పట్ల గౌరవం కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ వినూత్న కార్యక్రమానికి కళాశాల పరిసర ప్రాంతాల నుండి సుమారు 30 గ్రామాల సర్పంచులు హాజరై యువతలో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు, ఏవో డాక్టర్ ఫరీద్ బాబా, పాల్గొన్నారు.

# ఆశాలపై నిర్బంధాన్ని ఖండిస్తూ రాస్తారోకో

- **కారేపల్లిలో సీఐటీయూ, ఆశా వర్కర్స్ యూనియన్ ఆందోళన**

**టీ మీడియా,మార్చి30,సింగరేణి(కారేపల్లి):** ఆశా వర్కర్స్ చలో హైదరాబాద్ కార్యక్రమానికి అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి హైదరాబాద్‌కు ఒక్క ఆశా వర్కర్ కూడా వెళ్లకుండా పోలీసులు ఇళ్ల వద్ద, పోలీస్ స్టేషన్ల వద్ద నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ అధ్యక్షతన జరిగిన రాస్తారోకో కార్యక్రమంలో నరేంద్ర మాట్లాడుతూ, ప్రజల సమస్యలు వింటానని చెప్పిన ముఖ్యమంత్రి, అసెంబ్లీ సమావేశాల సమయంలో తమ సమస్యలను వినిపించేందుకు చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చిన ఆశా వర్కర్లను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు.ప్రజా ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆశా వర్కర్లు తమ న్యాయమైన హక్కుల కోసం హైదరాబాద్‌కు వెళితే, సమస్యలు పరిష్కరించకుండా తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడం బాధాకరమని పేర్కొన్నారు. అయినప్పటికీ ఆశా వర్కర్లు ఎక్కడా వెనకడుగు వేయకుండా పోరాటం కొనసాగించారని తెలిపారు.




ఆశా వర్కర్లు రూ.18,000 ఫిక్స్ వేతనం, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గత సమ్మె హామీల అమలు, కార్మికులుగా గుర్తింపు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు వంటి కనీస హక్కులనే కోరుతున్నారని స్పష్టం చేశారు.పీహెచ్‌సీ స్థాయి నుంచి దశలవారీగా ఆందోళనలు చేస్తూ సమస్యలు విన్నవించుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం, మహిళా కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. ఇప్పటికైనా ఆశాల సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ రాస్తారోకోలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వాంకుడోత్ కమల, ఉపాధ్యక్షురాలు జంగా కళ్యాణి, సరస్వతి, చంద్రమ్మ, దేవి, మేదరి కుమారి, పద్మ, భారతి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తాటి ఆకులతో అద్భుత కళాఖండాలు

- **గిరిజన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు నైపుణ్య శిక్షణ**

**టీ మీడియా ,మార్చి 30, కొణిజర్ల :**స్థానిక తెలంగాణ గిరిజన సంక్షేమ నివాస మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం వినూత్నమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీఓ) బి. రాహుల్ ప్రత్యేక సహకారంతో, సత్యమార్గం ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఈ శిక్షణ కొనసాగుతోంది.శిక్షకురాలు సుజాత విద్యార్థినులకు తాటి ఆకులతో ఆకర్షణీయమైన బుట్టలు, పూల గుచ్ఛాలు (బొకేలు), మాలలు మరియు వివిధ రకాల గృహోపకరణ వస్తువుల తయారీపై ప్రత్యేక అవగాహన కల్పించి, మెళకువలను నేర్పిస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థినులు తయారు చేసిన వస్తువులకు ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా ఆర్డర్లు రావడం విశేషం. ఇది విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే కాకుండా, వారు స్వయం ఉపాధి దిశగా ఎదిగేందుకు మార్గం సుగమం చేస్తోంది అని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. రజనీ మాట్లాడుతూ విద్యార్థినుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను




వెలికితీసేందుకు ఇలాంటి శిక్షణలు ఎంతగానో దోహదపడతాయన్నారు. వినూత్న ఆలోచనతో ఈ శిక్షణను అందజేస్తున్న ఐటీడీఏ పీఓ బి. రాహుల్ కి, సత్యమార్గం ఫౌండేషన్ సభ్యులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. రాజేశ్వరి, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ కో-ఆర్డినేటర్లు టి. సారిక, పి. శ్రావణి పాల్గొన్నారు.



## స్మార్ట్ కిడ్జ్ లో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ విజేతలకు బహుమతుల ప్రధానం

**టీ మీడియా ,మార్చి 30, ఖమ్మం:**స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్స్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సోమవారం మెడల్స్ ప్రధానం చేశారు. ఇంటర్నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు గణితం, సైన్స్,ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్షలను గతంలో నిర్వహించారు. ఈ ఒలంపియాడ్స్ లో 60 మంది చిన్నారులు తమ ప్రతిభ పాఠవాలతో విజేతలుగా నిలవడంతో సోమవారం పాఠశాలలో జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో చిన్నారులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. అంతర్జాతీయ,జాతీయ, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి పోటీలలో తమ పాఠశాల చిన్నారులు విజేతలుగా నిలిచి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింపచేస్తున్నారని తెలిపారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ విభాగాలలో అత్యున్నత ప్రతిభావంతులుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### లావాదేవీల్లో జాప్యం

**సాధారణంగా రద్దీగా ఉండే సమయంలోనే ముందుగానే మూసివేయబడటంతో అక్కడికి వచ్చిన మందుబాబులు అయోమయంలో పడి వెనుదిరిగారు. షాప్ అకస్మాత్తుగా మూసివేయడంపై స్థానికుల్లో చర్చనీయాంశంగా మారగా ఈ వ్యవహారంలో రాజకీయ కోణం కూడా ఉందేమోనని మందుబాబులు గుసగుసలాడుతున్నారు. భాగస్వాముల మధ్య ఉన్న విభేదాలు పరిష్కారమయ్యే వరకు షాప్ తిరిగి ఎప్పుడు తెరుచుకుంటుందో అనుమానంగా మారింది.**

## గంజాయి కేసులలో నిందితుడిపై పీడీయాక్ట్



**టీ మీడియా, మార్చి 30, బూర్గంపాడు** :మండలం సారపాక గ్రామానికి చెందిన షేక్.మున్వర్ షఫీ గంజాయి అక్రమ రవాణా చేస్తున్నందుకు 2024,2025 సంవత్సరాలలో బూర్గంపాడు పోలీస్ స్టేషన్ నందు రెండు (02) కేసులు,2024 లో లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ నందు (01) కేసు, 2024లో ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో (01) కేసు నమోదు చేయడం జరిగింది. చివరిగా 2025 ఏప్రిల్ నెలలో దుండిగల్ పిఎస్ లో 98 కేజీల గంజాయిని సరఫరా చేస్తూ దొరకగాఅక్కడ కూడా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ ఐదు కేసులలో షేక్.మున్వర్ మొత్తం 287 కేజీల గంజాయిను సరఫరా చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నందున అతనిపై పీడియాక్ట్ కొరకు పాల్వంచ డిఎస్పీ .సతీష్ కుమార్ సూచనలతో సీఐ .సతీష్ ప్రతిపాదించగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పర్యవేక్షణలో ప్రతిపాదిత ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి సీఐడి అడిషనల్ డీజిపి చారు సిన్హా నిర్బంధ ఉత్తర్వులు ను జారీ చేయగా డిటెన్షన్ ఆర్డర్ ప్రతులను షేక్.మున్వర్ కు అందజేసి చేసి అతనిని చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది.తేదీన అడ్వైజరీ బోర్డు (సలహా మండలి) షేక్.మున్వర్ పై వచ్చిన నిర్బంధ ఉత్తర్వులపై విచారణ జరిపి భౌతిక,సాంకేతిక ఆధారాలను పరిశీలించి, యాక్ట్ ను సమర్థిస్తూ సంవత్సర కాలం చర్లపల్లి జైల్లో నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రస్తుత సమాజంలో ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని,ప్రజల ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపించే గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను సేవించినా,సరఫరా(రవాణా) చేయడం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,వారిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో పీడియాక్ట్ లను నమోదు చేయడం జరుగుతుందని సీఐ సతీష్ తెలిపారు.అంతేకాకుండా పట్టుబడిన నిందితులు గంజాయి అక్రమ రవాణా ద్వారా సంపాదించిన ఆస్తులను కూడా కోర్టు ఉత్తర్వులతో జప్తు చేయడం జరుగుతుందని తెలియజేశారు.



## కుల వివక్షకు చెక్... ఐక్యతతోనే అభివృద్ధి

**టీ మీడియా, మార్చి 31, ముదిగొండ :** వెంకటాపురం గ్రామంలో సోమవారం సివిల్ రైట్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో కుల వివక్షకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావులేకుండా అందరూ ఐక్యంగా ఉండాలని స్పష్టం చేశారు. పరస్పర గౌరవం, సమానత్వ భావనతో ముందుకు సాగితేనే గ్రామం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ కందుల బాలచంద్రని ఎమ్మార్వో రవి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు, ఆర్ఐ కళ్యాణి, వార్డు సభ్యులు, బీఎస్పీ మండల నాయకులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ దీపికలు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యా సేవలకు ముగింపు

**కర్నాటి సువర్ణ-మాధవరావుకు ఘన సన్మానం**

**టీ మీడియా,మార్చి30,సింగరేణి(కారేపల్లి):**గిద్దవారిగూడెం ప్రాథమిక పాఠశాలలో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలు కర్నాటి సువర్ణమాధవరావులకు ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు పాల్గొని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నో సంవత్సరాలు విశిష్ట సేవలు అందించి విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన వారి సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొని పదవి విరమణ పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి జీవితంలో కొత్త అధ్యాయం ఆనందంగా, ఆరోగ్యంగా కొనసాగాలని ఆకాంక్షించారు.




## అర్హులైన వారందరికీ ఐటిడిఎ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- **ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు**

**టీ మీడియా,మార్చి30,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఐటిడిఎ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.గతంలో గ్రామ సభలో ఇందిరమ్మ కమిటీ ద్వారా లబ్ధిదారులుగా ఎంపికైన వారి పేర్లను కొత్త పాలకవర్గం తొలగించవద్దని కోరారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 లబ్ధిదారుల జాబితాల్లో రాజకీయ దృష్టి, ఆర్థిక లావాదేవీల కోసం సవరణలు చేయడం సరికాదని స్పష్టం చేశారు.అలాగే లబ్ధిదారుల నుండి రూ.30 వేల నుండి రూ.60 వేల వరకు బలవంతపు వసూళ్లను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పేదల వద్ద నుండి డబ్బులు వసూలు చేయడం అన్యాయమని, అర్హతే ప్రధాన ప్రమాణంగా ఉండాలని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకు ఎన్ఆర్ఈజీఎస్ కేంద్రం ద్వారా రావాల్సిన రూ.60 వేల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతిపత్రం సమర్పణలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె. నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.